కర్నూలు | నంద్యాల వార్త
27 సెప్టెంబర్ . 2023 బుధవారం పేజీలు 4

# దసర మహోత్సవాల ఏర్పాట్లకై సన్నాహక సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్26, ప్రభాతవార్త**
శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో అక్టోబర్ 15 నుండి దసర మహోత్సవాలు ప్రారంభం కానున్న నేపధ్యాయంలో మంగళవారంనాడు పరిపాలన భవనంలో మహోత్సవ ఏర్పాట్లపై అయా యూనిట్ల విబాగపు అధికారులు ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, ఆధ్యాపక, వేదపండింతులు, దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఈఓ డి.పెద్దిరాజు మాట్లడుతూ అన్ని విబాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టడంలో అన్ని విబాగాలు కూడా ప్రత్యేక దృష్టి కనబర్చాలన్నారు. అదే విధంగా ఉత్సవ రోజులల్లో శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరిపించాలని వైధిక సిబ్బందికి సూచించారు. ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగా గంగాధర మండపం వద్ద ఎల్.ఈ.డి స్క్రీన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉత్సవాల్లో సంప్రదాయ పద్దతిలో తగిన విధంగా ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించడం జరిగింది. అదే విదంగా శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో నాధస్వరంతోపాటు, కోలాటం, చెక్కభజన, నందికోలుసేవ, తప్పెటచిందు, మొదలైన జానపద కళారూపాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు మధుసుదన్‌రెడ్డి, దేవస్థానం ఈఈలు మురళీధర్‌రెడ్డి, రామకృష్ణ, ఏఈఓ ఫణిధర్‌ప్రసాద్, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

- ప్రశాంతంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర
- తల్లితో కలిసి కోలాటం ఆడిన కలెక్టర్ డా.సృజన
- మున్సిపల్ కార్యాలయం వద్ద గణేష్ యాత్రలో డాన్స్‌చేసిన కమిషనర్
- జ్యోతి ప్రజ్వలనతో నిమజ్జనం ప్రారంభించిన కలెక్టర్
- 2000 విగ్రహాలు నిమజ్జనం.. పర్యవేక్షించిన ఎస్పీ కృష్ణకాంత్



**నవరాత్రులు భక్తాదులచే పూజలందుకున్న గణాధిపతి గంగమ్మ ఒడి చేరాడు. గణపతి బప్పా మోరియా అంటూ భక్తాదులు ఆయనకు సెలవు పలికారు. ఎక్కడికక్కడ గణేష్ మంటపాల నుంచి యువకులు ఉత్సాహంగా చిందులేస్తూ గణేష్ శోభాయాత్రలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రమైన కర్నూలు నగరంలో మంగళవారం జరిగిన వినాయక నిమజ్జనం రాష్ట్రంలోని ప్రత్యేక గుర్తింపు పొందినడంలో సందేహం లేదు. చాలా ఏళ్ల క్రితం కర్నూలు నగరంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటయింది ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక పండుగతో పాటు గణేష్ నిమజ్జనాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. దీంతో కర్నూల్లో జరిగే గణేష్ నిమజ్జన ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

తాజాగా మంగళవారం నాటి గణేష్ నిమజ్జనోత్సవం... సాంప్రదాయం ప్రకారం గణేష్ నిమజ్జనానికి పాత నగరంలోని రాంబట్ల దేవాలయంలో కొలువైన గణనాయకుని మొదటగా కదిలిస్తారు. గణనాధుని నిమజ్జనానికి సిద్ధం చేసే ముందు అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్.సృజన, కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, కర్నూల్ ఎమ్మెల్యే హాఫీస్ ఖాన్, మాజీ శాసనసభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి, బిజెపి నాయకురాలు బైరెడ్డి శబరి ఇతర నాయకులు పాల్గొన్నారు. రాంబోట్ల దేవాలయం లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం నిమజ్జనానికి సాగనంపిన తర్వాత నగరంలోని ఇతర గణేష్ విగ్రహాలను కదిలించారు. అయితే యాత్రకు బయలుదేరేది మాత్రం రాంబోట్ల దేవాలయం గణేశుడు అయినప్పటికీ, తొలి నిమజ్జనం మాత్రం జిల్లా అధికార యంత్రాంగం పూజలు అందుకున్న పరిపాలన గణపతికే దక్కుతుంది. అదేవిధంగా ఈరోజు కూడా కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ మౌర్య,...

• వివరాలు 2లో









# బై..బై.. గణేశా..!

## రూ.2 వేల నోట్ల మార్పిడి..
# నాలుగు రోజులే..!

**- అక్రమ నోట్ల మార్పిడి సంపాదనలో.. బ్యాంకు అధికారులు**



**దేశంలో రూ.2 వేల నోటు మార్పిడికి రిజర్వుబ్యాంకు అఫ్ ఇండియా ఇచ్చిన గడువు మరో నాలుగు రోజుల్లో ముగియనుంది. ఈనెల 30వ తేది వరకు రూ.2 వేల నోట్ల మార్పిడి చేసుకోవాల్సి ఉందని పెద్దనోటుగా కొనసాగిన ఈనోటును ఆర్బీఐ రద్దుచేసింది. ఈనోట్లు ఉన్నవారు మార్చుకు నేందుకు ఈనెల 30 వరకు గడువు ఇచ్చింది.**

**నంద్యాల విద్య, సెప్టెంబరు 26, ప్రభాతవార్తః**
ఇప్పటికే చాల మంది వద్ద నున్న నోట్లను మార్పు చేసుకోవడం తమ ఖాతాలో వేసుకోవడం జరిగింది. ఇంకా ఏవరైనా మిగిలిపోయి ఉంటే ఈనాలుగు రోజులో మార్పిడి చేసుకోవాలని రిజర్వుబ్యాంకు అదేశాలు జారీచేసింది. నాలుగు రోజుల్లో ఈనెల 28న మిలాద్‌వున్ నబి బ్యాంకు సెలవుగా ఉంది. దీంతో మిగిలిన రెండు రోజులే నోట్ల మార్పిడికి అవకాశం ఉంది. ఈనెల 29,30 తేదిల్లో నోట్ల మార్పిడి చేసుకోవాల్సి ఉంటుంది. నెలాఖరు కావడంతో బ్యాంకుల్లో అధిక రషి నెలకోనే ప్రమాదం ఉంది. ఏవరిదగ్గరైనా 2 వేల నోట్లు మిగిలిపోతే జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతానికి రిజర్వుబా ్యంకు అఫ్ ఇండియా గడువు పెంచలేదు. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. చాల బ్యాంకుల్లో బ్యాంకు అధి కారులు రూ.2 వేల నోట్ల రూపాయల మార్పిడిలో అనేక అవకతవకలకు పాల్పడ్డారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. చాల మంది ధనికుల వద్ద వున్న డబ్బును 2 వేల రూపాయలు నోట్లను మార్చుకోవడానికి బీనామిదారుల ఖాతాల్లో మొత్తాలు వేసి మార్చుకున్నట్లు అందుకు బ్యాంకు అధికారులు సహరించినట్లు వారికి కమిషన్లు అందజేసినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. నందా ్యల్లో ఓ వ్యక్తిఖాతాలో రూ.2 లక్షలు జమ అయ్యాయి. అవి తమ ఖాతాలోకి ఎలా వచ్చాయో తెలుసుకునే లోపు తిరిగి ఆ మొత్తాన్ని బ్యాంకు అధికారులు బదిలీ చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. బ్యాంకు అధికారులే రూ.2 వేల నోట్లు ఆఖాతాలో జమచేయడం తిరిగి ఆఖాతా దారుడు గుర్తించేలోపు బదిలీ చేయడం వంటి సంఘ టనలు జరుగుతున్నాయి. దీంతో బ్యాంకు అధికారులపై ఖాతాదారులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేస్తే నిజాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు కోరుతున్నారు.



**టమోటా రైతు పరిస్థితి దయనీయంగా మారింది. కరువు కాలంలో కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతు దిగాలు చెందుతున్నాడు.ప్రస్తుతం ధరలు ఇలాగే కొనసాగితే పెట్టుబడులు కూడా చేతికి అందవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈఏడాది ఎంతో ఆశతో రైతులు టమోటా సాగుచేశారు. సాగు ప్రారంభంలో ధరలు బాగా ఉండటంతో కంటికి రెప్పలా పంటను కాపాడుకున్నారు.పంట చేతికి అందే సమయానికి వ్యాపారుల మాయజాలనికి రైతులు బలవుతున్నారు.ధరలు పూర్తిగా పడిపోయాయి.మార్కెట్‌లో బాక్స్ ధర రూ.60లోపే ధర పలుకుతుంది.దీంతో రవాణా ఖర్చులు,కూలీల ఖర్చులు పెరిగడంతో పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.**

• వివరాలు 2లో

- నష్టలు భరించలేక పంటను దున్నివేస్తున్న రైతులు..
- పెట్టు బడులు రాని వైనం...
- మార్కెట్‌లో బాక్స్ ధర రూ.60
- అమ్మకం జరపడం,రావాణాకు బాక్సు రూ.41 ఖర్చు...
- అప్పుల పాలవుతున్న టమోటా రైతు...





# నష్టాల బాటలో.. టమోటో రైతన్న..!

**గోనెగండ్ల, ప్రభాతవార్త :**

## శ్రీమఠం హుండీ.. ఆదాయం రూ.3.82 కోట్లు



**మంత్రాలయం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**
దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సెప్టెంబర్ నెలకు గాను రూ.3,82,59,839 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. 34 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 53 గ్రాములు, వెండి 1200 గ్రాములు భక్తులు సమరి ్పంచి నట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. శ్రీమఠం హుండీ ఆదాయంలో ఇంతపెద్ద మొత్తంలో ఆదాయం రావడం ఇదే మొదటిసారన్నారు.

## చంద్రబాబుపై బురద చల్లితే ఊరుకునేది లేదు..

**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ**



**ఆలూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త**
తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుపై బురద చల్లితే ఊరుకునేది లేదని ఆలూరు తెదేపా ఇంచార్ జ్ కోట్ల సుజాతమ్మ హెచ్చరించారు. మంగళవారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కోట్ల సుజాతమ్మ ఆద్వర్యంలో చేపట్టిన సామూహిక నిరాహార దీక్ష నందు తెదేపా వీరశైవ లింగాయతీ, జంగమ నాయకులు, మాజీ జడ్‌పిటిసి రాజశేఖర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపిపి నెరణికి మల్లిగౌడ్, మాజీ సర్పంచ్ బసవన్నగౌడ్, ఉమాకాంత్ స్వామి, జనార్ధన్ స్వామి, కురుకుంద మల్లికార్జునగౌడ్‌లు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని అడ్డగోలుగా పరిపాలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్షలకోట్లు దోచుకున్నదెవరో రాష్ట్ర ప్రజలకు తెలుసునని ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు 45ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మరక అంటని బాబుపై బురదచల్లితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదరి ్శనారాయణరెడ్డి, జిల్లా నాయకులు భాస్కర్, కొమ్ము రామాంజి, మండల కన్వినర్ అశోక్ యాదవ్, నాయకులు దేవేంద్ర, మల్లికార్జున గౌడ్, తిమ్మన్నగౌడ్ తదితరులున్నారు.

## మురికి కుంట లాంటి బిజినవేములను - అందమైన బిజినవేములగా మార్చిన బిసి

### : నాల్గు దశాబ్దాల చరిత్రను తిరగ రాసిన బిసి

**బిజినవేముల(కోవెలకుంట్ల), సెప్టెంబరు 26, ప్రభాతవార్త**
ఎన్నికల సమయంలో నాయకులు ఎన్నో వాగ్దానాలు చేస్తారు. అవి అన్నింటిని నేరవేర్చి మాట మీద నిలబడే నాయకుడిని లీడరు అంటారు. అయితే చాలా మంది ఎన్నికలు ముగిసిన పిదప తాను చేసిన వాగ్దానాలను గాలికి వదలి తన పదవిని కాపాడుకునే పనిలో పడతారు. కాని ఇక్కడ మొదటి సారిగా రాజకీయ అరగ్రేటము చేసి ఒకే సారి శాసనకు వెల్లిన ఏకైక వ్యక్తి మా ఈ నాయకుడు బిసి జనార్ధనరెడ్డిని బిజినవేముల గ్రామ తెలుగు తమ్ముళు గజ్జల వృశేనయ్య, పెద్ద వృశేనయ్య, షరీఫ్, రాదాకృష్ణలు అంటున్నారు. అయన మాట ఇస్తే చాలు దాని కోసం ప్రభుత్వం నిదులు విడుదల చేయలని వచ్చే వరకు అగాలని చెప్పే వ్యక్తి అసలు కాదని పదవిలో ఉన్న లేక పోయిన తాను ఇచ్చిన మాట కోసం సొంత నిదులు వెచ్చి ఏకంగా 40సంవత్సరాలు నుండి కూడా పరిస్కారము కాని సమస్యకు పరిసా ్కరము చేసిన చూపిన వ్యక్తి జనార్ధనుడన్నారు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని బిజినవేముల గ్రామంలో ఓట్లలోనే



2లో

# బై బై గణేశా..!

**(తరువాయి)** కలెక్టర్ సృజన తండ్రి మాజీ ఐఏఎస్ అధికారి మాజీ కలెక్టర్ గుమ్మళ్ల బలరామయ్య ఆయన సతీమణి సుగుణ, డిఆర్ఓ మధుసూదన్ రావు, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్ లు పూజలు నిర్వహించి గణ వినాయకుని అక్కడి నుంచి సాగనంపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు కర్నూలు నగరంలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన పరిపాలన గణపతితో ప్రారంభించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హైదరా బాద్ తర్వాత అంత ఘనంగా కర్నూలు నగరంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపు కుంటామని సాంప్రదాయానికి ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా కేసీ కెనాల్ కు నీరు రావేమో అనుకున్నామని కానీ ఇప్పుడు నీరు కూడా వచ్చినందున మరింత విజయవంతంగా వినాయక నిమజ్జనం జరుపుకొనుటకు అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా ఈరోజు కర్నూల్ నగరంలో సుమారుగా 2000 విగ్రహాలు నిమజ్జనం అవ్వబోతున్నాయని అందుకు తగిన ఏర్పా ట్లు చేశామని అన్నరు. మొదటిగా పరి పాలన గణపతి నిమజ్జనం జరిగిన తర్వాత మిగిలిన విగ్రహాల నిమజ్జనం జరుగుతాయ న్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమం చాలా విజయవంతంగా జరిగి కర్నూలు జిల్లాకు ఇంకా మంచి జరగాలని కోరుకుంటున్నానని కలెక్టర్ తెలిపారు.

ఈ దఫా పరిపాలన గణపతి శోభాయాత్ర అత్యంత ఆసక్తికరంగా సాగింది. కలెక్టర్ కాంప్లెక్స్ లో నుండి బయలుదేరిన గణాధిపుడు గాంధీ విగ్రహం వద్దకు చేరుకోగానే కలెక్టర్ తన కుమారుడు తల్లిదండ్రులతో కలిసి శోభాయాత్రలో చేరారు. అక్కడ చాలా సేపు సందడి చేశారు. మహిళలు కోలాటం ఆడుతుండగా వారితో కలిసి మొదట కలెక్టర్ తల్లి సుగుణ కోలాటం ఆడారు. తర్వాత కలెక్టర్ సృజన మహిళలతో కలిసి కోలాటం ఆడి శోభాయాత్రలో ఉత్సాహాన్ని నింపారు. గాంధీ విగ్రహం వద్ద చాలాసేపు కలెక్టర్ కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడంతో అక్కడ సందడితోపాటు ఉత్సాహం నింపింది. అక్కడి నుండి పరిపాలన గణపతి శోభాయాత్ర నిమజ్జన ప్రాంతమైన వినాయక ఘాట్ చేరుకుంది. అక్కడ కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య, ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యే హాఫీస్ ఖాన్, మాజీ పార్లమెంట్ సభ్యులు టీజీ వెంకటేష్ జ్యోతి ప్రజ్వలతో నిమజ్జనానికి శ్రీకారం చుట్టారు. వేద పండితుల పూజలతో గణనాధుని గంగమ్మ ఒడికి చేర్చారు.

**భద్రతను సమీక్షించిన ఎస్పీ కృష్ణకాంత్**

కర్నూలు పట్టణంలో ఈ రోజు గణేష్ నిమజ్జనం పురస్కరించుకుని ఊరేగింపు మార్గాలు, నిమజ్జనం ప్రాంతాలను, నిమజ్జనం బందొబస్తు ఏర్పాట్ల ను జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పరిశీలించారు. వినాయక ఉత్సవాల్లో ఆఖరు ఘట్టమైన గణేష్ నిమజ్జనం జిల్లా కేంద్రంలో సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కర్నూల్ పట్టణ పరిధిలోని ముఖ్యమైన కూడళ్ళు, రహదారులలో పర్యటించి పోలీసు అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నిమజ్జనం ప్రాంతమైన వినాయక ఘాట్ కెసి కెనాల్ కాలువను పరిశీలించి పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జనం పూర్తి అయ్యే వరకు అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖ అధికారుల సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమనీ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శోభాయాత్ర కొనసాగే కూడళ్లను సందర్శించి తగు సూచనలు జారీ చేశారు.

# నష్టాల బాటలో టమోటో రైతన్న

**2000 ఎకరాల్లో టమోటా సాగు ః** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గోనెగండ్ల, నందవరం ఎమ్మిగనూరు మండలాల్లో దాదాపు బావులు బోర్ల కింద 2వేల ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశారు. ఎకరం పంట పెట్ట బడికి దాదాపు రూ.90వేల నుంచి రూ.1లక్ష వరకు ఖర్చు అవుతుంది. పండిన పంటను మార్కెట్కు తీసుకువెళితే బాక్స్ కేవలం రూ.60నుంచి రూ.70 దాటడం లేదని టమోటా రైతులు వాపోతున్నారు. ధర పడిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.

**దళారులదే రాజ్యంః** రైతు నుంచి వ్యాపారులు కిలో రూ.2.40పైసలకు కొనుగోలు చేసి వారు కిలో రూ.20లకు అమ్ముకుంటున్నారు. దీంతో వారికి కిలోకు రూ.17.60 లాభం వస్తుంది. ఒక బాక్స్లో 25 కేజిల టమోటా ఉంటాయి. కష్టపడి పండించిన రైతులకు మాత్రం నష్టాలే మిగులుతున్నాయి. ఎకరం పొలంలో రోజుకు ఒక సారి 50 బాక్సులు టమోటాలను కోస్తారు.

కూలీ ఖర్చులు-ః రోజు టమోటాలు 50 బాక్సులు కోయడానికి ఐదు మంది కూలీలు కావాలి. వారికి ఒక్కొక్కరికి రూ.250 ప్రకారం ముగ్గరికి రూ.1250 బాక్సులు ఆటోలో లోడ్ చేయడానికి ఇద్దరు కూలీ కావాలి ఒక్కొక్కరికి రూ.400 ప్రకారం ఇద్దరికి రూ.800 ఇవ్వాలి.

**ప్రస్తుతం మార్కెట్లో ఒక బాక్సుకు పలికే ధర రూ.60 రవాణా ఖర్చులు ః** గోనెగండ్ల నుంచి ఎమ్మిగనూరు కు రవాణా ఖర్చు మాక్సుకు రూ.25 ప్రకార ం 50బాక్స్ కు రూ.1250, కమీషన్ ఏజె ంటు రూ.100కు రూ.10 ప్రకారం రూ.1500లకు రూ.150 హమాలీకి బాక్సుకు రూ.4 ప్రకారం రూ.50 బాక్సుకు రూ.200 మున్సిపాలికి బాధ, రూ.4 ప్రకారం రూ.50బాక్సులకు రూ.200 ఈప్రకారం వ్యాపారం జరుగుతుంది. మర్కెట్కు తరలించాడానికి రూ.43 ఖర్చు అవుతుంది. వ్యాపారం జరిగేది 50 బాక్సులకు రూ.60 ప్రకారం రూ.3000 వస్తుంది. రూ.3850 ఖర్చు అవుతుంది. ఇక రైతుకు విగిలేది ఏది లేదు ఇంకా చేతి నుంచి రూ.850పడుతుంది. ఇక పెట్టుబడి, పిచికారి మందులు, కాంప్లెక్స్ ఎరువులు నీరు కట్టేందుకు ఇతరత్ర ఖర్చులకు ఏలా అని రైతులు వాపోతున్నారు. పెట్టుబడిపోయి అప్పుల పాలవుతున్నామని రైతు ఆవేదన చెందుతున్నారు.

**కూలీలు పెట్టేందుకు చేతకాక ఏడు ఎకరాల పంటను దున్నేవేశాడు ః కారుమంచి రఫిక్ రైతు గోనెగండ్ల.**

గోనెగండ్ల గ్రామం తనకు ఉన్న ఏడు ఎకరాల పొలంలో టమోటా పంటను సాగు చేశాడు. ఇంట్లో ఉన్న వారు అందరు పొలం పనులే చేస్తారు కావున ఒకింత పంటకు పెట్టబడి తగ్గుతుందని భావించారు. అయితే ఏడు ఎకరాల పంటకు ఇప్పటి వరకు రూ.6లక్షల పెట్టుబడి అయింది. ప్రతి రోజు 120 బాక్స్లు టమోటా వస్తుంది. మార్కెట్ ధర లేదు. రవాణ ఖర్చు లకు కూడా రావడం లేదు. ఇక చేసేది లేక ఎడురాల పంటను దున్ని వేశాడు. అరు లక్షలు నష్టం వచ్చిందని బోరుమన్నాడు. రెండు నెలల క్రితం కిలో టమోటా రూ.100 ఉన్న టమోటా గత నెల రోజుల నుంచి ధర పడిపోయింది. పంట నష్టంతో కారుమంచి రఫిక్ ఆవేదన వ్యక్తం చేశారు.

**పెట్టుబడి కూడా రావడం లేదు. నాగరాజు రైతు గోనెగండ్ల :**

తనకున్న రెండు ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశాడు. ఇప్పటి వరకు రూ.1.50లక్షలపైగా పెట్టుబడి అయింది. అయితే ధర అమాంతంగా పడిపోయింది. మార్కెట్లో బాక్స్ రూ.60 నుంచి రూ.70లోపే పలుకుతుంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక అప్పల పాలు కావాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నాడు. టమోటా పంట సాగు చేసి రూ.లక్షల్లో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం అదుకోవాలని రైతు నాగరాజు కోరారు.

# రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో.. సూచనలు

**కర్నూలు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** రాయలసీమ ఎక్స్ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఈరోజు నారాయణ జూనియర్ కాలేజీ నందు రోడ్డు భద్రత నియమాలు గురించి స్టూడెంట్స్ కి వివరించడం జరిగింది హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, రహదారుల మీద సీటు బెల్ట్ లేకుండా కారు నడపడం, డ్రైవింగ్ చేయు నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడు కోకుండా ఉండడం, పరధ్యానంలో వెహికల్స్ నడపటం, మద్యం సేవించ కుండా ఉండడం, నిర్దేశించిన స్పీడ్ లో నడపడం, రహదారి దాటునప్పుడు పాదాచారులకు ప్రాధాన్యత ఇవ్వడం ఇటువంటివి హైవే మీద వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని హైవే మీద ప్రయాణం చేయాలని తగు సూచనలు రాయలసీమ ఎక్స్ప్రెస్ ఆధ్వర్యంలో కాలేజీ స్టూడెంట్స్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ నారాయణ జూనియర్ కాలేజ్ డీన్ విశ్వనాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు నేషనల్ హైవే కర్నూల్ టూ కడప ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్, ఆపరేషన్ హెడ్ అరుణ్ రాజ్, నన్నూర్ టోల్లప్లాజా మేనేజర్



రవీరంజన్, పలువురు పాల్గొన్నారు

## కంపాజిషన్ అవగాహన సదస్సు

**పత్తికొండ, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో ఉపాధ్యాయులకు కంపాజిషన్ ట్రైనింగ్లో శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మండలంలోని హోసూరు గ్రామ హైస్కూల్లో మ్యాథ్స్ సబ్జెక్టు పై అవగాహన సదస్సు, పట్టణంలోని బాలికల ప్రభుత్వ హైస్కూల్లో తెలుగు, హిందీ సబ్జెక్టుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యూ సిలబస్ పై క్వశ్చన్లు, అన్సర్లు తయారు చేయడం, సాంకేతిక పద ్ధతుల్లో ఉపాధ్యాయులకు ప్రభుత్వం బోధన పై విద్యార్థులకు సులభంగా నేర్చుకోవడం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కంపాజిషన్ ట్రైనింగ్లు ఏర్పాటు చేశారన్నారు. బోధన అందిస్తున్న ఉపాధ్యాయులు శిక్షణ అండ్ స్కూల్ అసిస్టెంట్లు, ప్రైమరీ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందనిన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రమేష్, మస్తాన్వలిలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

**దేవనకొండ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు ఎస్టిబిసి కళాశాల గ్రౌండ్లో జరిగిన జిల్లా స్థాయి హాకీ అండర్-17కు గాను మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉదయ్కుమార్, వీరకుమార్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని పాఠశాల హెచ్ఎం ఎస్డిఐస్ జ్యోతి అన్నారు. వీరికి మంచి మెళకువ లు, నైపుణ్యతతో శిక్షణ ఇచ్చిన పిఈటి వీణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మొగతాల్ సుధాకర్, ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికకు కృషి చేయాలని సూచించారు.

## శనగ విత్తనాల రాయితీపై రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**తుగ్గలి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** శనగ విత్తనాల రాయితీపై రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పవన్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీసీజన్ 2023-24కు శనగ రాయితీ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాయితీ విత్తనాల కొరకు రైతుభరోసా కేంద్రాలలో పట్టాదారు పాస్పుస్తకం, ఆధార్ జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. క్వింటం ధర రూ.8100లు కాగా ప్రభుత్వం రాయితీ రూ.3240లు ఇవ్వగా రైతుకు రూ.4860లు చెల్లించాలన్నారు.

## ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలి

**పత్తికొండ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి నష్టపోయిన పంటకు ఎకరాకు రూ.50వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఏపిరైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్లు అన్నారు. మంగళవారం సిపిఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి పూతకాయలు లేని పంటలతో ప్రదర్శనగా నాలుగు స్థంబాల వరకు నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికి ఎకరాకు రూ.50వేలు, టమోటా, జొన్న, కంది, వేరుశనగ పంటలకు ఎకరాకు రూ.30వేలు, మిర్చి, ఉల్లి పంటకు ఎకరాకు రూ.1లక్ష నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. రైతుసంఘం, ఏఐవైఎఫ్, సిపిఐ నాయకులు కారన్న, కారుమంచి, నెట్టకంటయ్య, గుండుభాష, సుంకన్న, శ్రీనివాసులు, పెద్దయ్య, గిడ్డయ్యగౌడ్, రాజప్ప, జొలా పురం కాశీ, నాగేంద్ర, వెంకటరాముడు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ మహిళల మహా ధర్నాను అణిచివేయడం తగదు

**ఆదోనిలీగల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త ;** అంగన్వాడీ మహిళల మహా ధర్నాపై ప్రభుత్వం పోలీసుల ద్వారా అణిచివేత చర్యలకు పాల్పడడం దారుణమని ఐఎఫ్టీయూ నాయకులు, కర్నూలు ప్రధాన కార్యదర్శి వెంకప్ప అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు ప్రభుత్వ తీరుకు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎఫ్టఈయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టీయూ) రాష్ట్రరరభుత్వ వ్యతిరేకంగా విధానాలను ఖండించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపు పరిపాలన జరుగుతుందని, మహిళలని కూడా చూడకుండా చున్నీలు, శరీలు, లాగేస్తూ మహిళలపై మహిళా పోలీసులతో రౌడీయిజం చేయిస్తూ వారిని గాయపరిచారన్నారు. జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికి పోయేకాలం దగ్గరకు వచ్చిందన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా పోలీసులతో దాడులు చేయించడం తగదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.10 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు కనీస వేతనం రూ.26 వేలు అందించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాద్యుటినీ ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, నాయకులు పవన్, సునీల్, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే యువత భవిష్యత్తుకి గ్యారెంటీ

**కొత్తపల్లి, సెప్టెంబర్26, ప్రభాతవార్త ;** చంద్రబాబుతోనే యువత భవిష్యత్తుకి భరోసా ఉంటుందని తెలుగుదేశంపార్టీ మండల నాయకులు నారపురెడ్డి అన్నారు. మంగళవారం కొక్కెరంచ గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారు తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే రైతులకు సాగుకోసం రూ.20వేలు, నిరుద్యోగులకు రూ.3వేల భృతి, 20 లక్షల ఉద్యోగాలు, మహిళలకు సంవత్సరానికి 3 సిలిండర్లు, ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో పేదలకు భరోసాను ఇస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లో తెలుగుదేశంపార్టీ నాయకులు రమణారెడ్డి, షరీఫ్బాషా, దాసు, రామచంద్రగౌడ్, చిన్నస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు మంచి పౌష్టికాహారం అందించాలి

**ఆస్పరి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** గర్భిణులు, బాలింతలు, పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపిపి ఉమాదేవి భర్త రామాంజనేయులు, సర్పంచ్ మూలింటి రాధమ్మ, ఎఓ రాధలు అన్నారు. మంగళవారం ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మలదేవి ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాలను ఆస్పరి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడి కార్యకర్తలతో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ పరిధిలో ఉన్నటువంటి గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాలతో కూడినటువంటి ఆహారం తినడం వల్ల వారికి పోషక లోపంతో కాకుండ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. చిరుధాన్యాలు సజ్జలు, రాగులు, కొర్రలు తదితర పోషకాలతో ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముఖ్యంగా పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే పాలు, గుడ్లు సక్రమంగా అందించాలన్నారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ పద్మావతి, సునీత, శివలింగమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించండి

**బండిఆత్మకూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్తః** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మంగళవారం మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి అధ్యక్షత మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ముందుగా మండల అధ్యక్ష పదవి బాధ్యతలు రెండు సంవత ్సరాలు పూర్తిచేసుకున్న సందర ్భంగా మండల అధికారులు, నాయకులు ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలు పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో అన్నిశాఖల అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. మండలంలో పాఠశాలల పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ఎంపిటిసిలు, సర్పంచులు సమిష్టి కృషిచేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈసమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. పలుశాఖ అధికారులు వారిపరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఈసమావేశంలో వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ వాసుదేవగుప్తా, వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ, తహశీల్దార్ రవికుమార్, ఇఒఆర్డీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ ముంతల మధురాణి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ను తీవ్రంగా ఖండిస్తూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీకి చెందిన వడ్డెర సంఘం సభ్యులు ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలను పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం నిర్వహించారు. ఈ దీక్షల్లో పాల్గొన్న వారికి బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి, నంద్యాల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రాయలసీమ సలాం, ఎస్సీ సెల్ కృష్ణనాయక్, టిప్టాప్ కలాం, యనకండ్ల ఖాదర్లు వారికి పూలమాలలువేసి దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఎలాంటి ముందస్తు నోటీసులు అందజేయకుండా, ఎఫ్ఐఆర్లో తన పేరు లేకపోయినప్పటికి అరెస్ట్ చేయడం చాలా దారుణమన్నారు. ఆయన 45సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎలాంటి కేసులులేని మచ్చలేని మనిషి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, మిట్టపల్లె సుబ్బారెడ్డి, టీడీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం ఎస్టి గురుకలు విధ్యార్ధులు అధృష్యం

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్26, ప్రభాతవార్త :** శ్రీశైలం ఐటిడిఏ పరిదిలో నడుపబడుతున్న ఎస్టి గురుకుల బాలుర విద్యాలయంలో విద్యానభ్యసిస్తున్న పదోతరగతి విద్యార్ధులు నలుగురు అదృష్యమైన సంఘటన అలస్యంగా వెలుగు చూసింది. కాగా విధ్యార్ధుల అధృష్యంపై కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యవైకరి అవలంబిచడంతో గత ఆరు రోజుల నుండి విధ్యార్ధుల అచూకి జాడలేదు. విధ్యార్ధుల జాడ తెలియకపో వడంతో శ్రీశైలం ఐటిడిఏ పిఒ రవింద్రరెడ్డి స్పదించి సంబందిత కళాశాల ప్రిని ్స పాల్కు, వార్డెన్ను వివరాలు అడిగితెలుసుకొని వారికి మెమెలు జారి చేసారు. పిల్లలు అచూకి కానరాకపోతే స్థానిక పోలీస్టేషన్లో పిర్యాదు ఎందుకు చేయాలేదని వారిని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## దళిత వాడలో త్రాగునీటి కొళాయిలు వేయించండి-బిజెపి

**వెల్దుర్తి, సెప్టెంబర్26, ప్రభాతవార్త :** దళిత వాడలో త్రాగునీటి పైపులైన్ నడిపించి ఇంటింటి కొళాయిలు వేయించాలని మండల బిజెపి అధ్యక్షులు బి.కోటియాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలోని బుక్కాపురం గ్రామంలో మంగళవారం తాను మండల బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించామన్నారు. ఆ గ్రామంలోని దళితవాడలోని ప్రజలతో మాట్లాడామన్నారు. దాదాపు 60 ఇళ్లు ఉన్నను ఇతర కారణాలు చెప్పి ఆ కాలనీకి పైపులైన్ వేయలేదన్నారు. ప్రధానమంత్రి జలకళ పథకానికి సంబంధించి ఇంటింటి కొళాయిలు వేయలేదని పలుమార్లు వైకాపా నాయకులను, అధికారులను వేడుకున్న పట్టించుకోలేదని కాలనీవాసులు తమకు తెలిపారన్నారు. ఇకపోతే ఇతర కాలనీల్లో ఒకేచోట 4 నుంచి 5 కొళాయిలు వేయగా అక్కడకు వెళ్లి నీళ్లు తెచ్చుకునేందుకు దళిత మహిళలు వెళ్తే నీళ్లు ఇవ్వడం లేదన్నారు. అనంతరం వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయానికి బిజెపి మండల అధ్యక్షులు కోటియాదవ్, నాయకులు, కార్యకర్తలతో కలిసి వచ్చి ఇదే విషయాన్ని ఎంపిడిఓ శ్రీనివాసరావుకు తెలియజేసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేశ్వర్లరెడ్డి, సలాంబాషా, షేక్షావలి, నాగమద్దిలేటి, తిరుపాలు, రాము, నాగేశ్వరరావు, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు పాముకాటు - తప్పిన ప్రాణాపాయం

**మాధవరం(మంత్రాలయం), సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఓ హహిళను పాము కాటువేసింది. అదృష్టవశాత్తు మహిళకు ప్రాణాపాయం తప్పింది. వివరాల మేరకు గ్రామానికి చెందిన పైబావి ఉరుకుందమ్మ అనే మహిళ రాత్రి సమయంలో బహిర్భూమికి వెళ్ళింది. అదే సమయంలో మహిళను పాము కాటువేసింది. మహిళ పాముకాటు విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపింది. కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అదృష్టవశాత్తు మహిళ ప్రాణాపాయం నుండి తప్పించుకుంది. ప్రస్తుతం మహిళ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది.

## పంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

**హాలహర్వి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** రైతులు ఖరీఫ్లో సాగు చేసిన పంటలను తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలని ఆలూరు ఏడిఏ సునీత అన్నారు. మంగళవారం మండలంలోని గూళ్యం, హాలహర్వి గ్రామాలలో ఆమె పర్యటించారు. ఖరీఫ్లో సాగుచేసిన మిరప, వరి, పత్తి తదితర పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుట్యూబ్లో రైతులకు సంబంధించిన ఆర్బికె చానల్ పంటలకు సంబంధించిన అన్ని విషయాలు ప్రసారమవుతున్నాయని తెలిపారు. ఈ చానల్లో రైతులు సాగు చేసిన పంటల పోషణపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. అంతేకాకుండ రైతులు పంట సాగుకు ముందు విత్తనశుద్ది చేసుకుంటే పంటలకు ఎలాంటి చీడ, పీడ తెగుళ్లు సోకవన్నారు. అలాగే రైతులు భూసార పరీక్షలు చేసుకోవడం వల్ల పంటకు ఏమోతాదులో ఎరువులు, మందులు వాడాలో తెలుస్తుందని ఆమె రైతులకు సూచించారు. ప్రతిఒక్క రైతు పంటల సాగుపై వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని ఆమె కోరారు. హాలహర్వి మండలానికి 6550క్వింటాళ్ల సబ్సీడీ పప్పుశనగ విత్తనాలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. 40శాతం సబ్సీడీతో రైతులకు పప్పుశనగ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎకరాకు 25కేజీల ప్యాకెట్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శివశంకర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ మనోజ్, గురుస్వామి, మేరీ తదితరులున్నారు.

## జెసి శర్మ నివేదికను కేంద్రానికి పంపడంపై కృతజ్ఞతలు



**వెలుగోడు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్లోని బేడ బుడగ జంగాలపై వేసిన జెసి శర్మ నివేధికను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలోనే అమోదం తెలిపి ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి నివేదికను పంపుతున్నందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్రెడ్డికి, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా, మేరుగు నాగార్జునకు మంత్రులకు, ఎమ్మెల్యేలకు బేడ బుడగ జంగం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపి నగర్లో జరిగిన ఈ సమావేశంలో సంఘం పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టాలి..సిపిఐ,ఏఐకెఎస్

**ఎమ్మిగనూరు , సెప్టెబంర్ 26 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో కర్నూలు జిల్లాగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాని తహశీల్దార్ కార్యాలయం నందు సిపిఐ, ఏఐకెఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి బిటి చినన్న అధ్యక్షత వహించారు. ఈ సంధర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పంపన్న గౌడ్, పట్టణ కార్యదర్శి రంగన్నలు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్ రైతులు వేసిన అన్ని రకాల పంటలు ఎండి పోవడంతో కర్నూలు జిల్లాలో రైతులు అప్పుల పాలై అత్మహ్యతలు చేసుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం రైతులను ఇప్పటికే అప్పులు పాలై, చేసిన అప్పులను కట్టలేక వలసలు వెళ్లడం జరుగుతుందని, కాబట్టి ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను రద్దు చేసి, రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్ట పరిహారం చెల్లించి, పంటల భీమా ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకొవాలని కోరారు. ఈకార్యక్రమంలో జబ్బర్, వెంకటేశులు, ఇస్మాయిల్, శాంతప్ప, రాజీవ్, దాదావల్లి, మల్లికార్జున, నరసింహులు, ఖాజా తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ,అథెలిటిక్స్పోటీలకు ఎంపికైన లక్ష్మాపురం గురుకులం బాలికలు - ప్రిన్సిపాల్

**పగిడ్యాల, సెప్టంబరు 26, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు రాష్ట్రస్థాయి కబడీ ,అథెలిటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, పీడి ఆదిలక్ష్మి, పీఈటీ లావణ్య తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 25వతేదీన కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో అండర్ -19 విభానికి నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీపోటీలలో పాల్గొని ప్రతిభకనబరచడంతో రాష్ట్రస్థాయికబడ్డీపోటీలకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.తబిత ఎంపికయ్యారన్నారు. అదేవిధంగా అథెలిటిక్ ్స పోటీలలో పరుగు పందెంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రత్యూష, హైజెప్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హరిక ఎంపికయ్యారనీ ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, పీడి ఆదిలక్ష్మి, పీఈటీ లావణ్య తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు, అథెలిటిక్స్లోపరుగు పందెలో, హైజెప్లో రాష్ట్రస్థాయిపోటీలకు ఎంపికైన జి.తబిత, ప్రత్యూష, హరిక లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

**హొళగుంద, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని రజక సంఘం నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక మడివాళ మాచయ్య స్వామి గుడి దగ్గర చాకలి ఐలమ్మ జయంతి సభను హొళగుంద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం సాయుధ రైతాంగ పోరాటంలో తనవంతు పాత్ర పోషించిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఈ తరం చాకలి ఐలమ్మ చరిత్రను గుర్తు పెట్టుకోవాలన్నారు. ఆమె జీవిత చరిత్ర బావి తరాలకు తెలియజేయాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. తన పోరాట పటిమతో రజకులకు ఘనకీర్తిని సంపాదించి పెట్టిన మన రజక వీరవనిత చాకలి ఐలమ్మ చరిత్ర ఆంధ్ర, తెలంగాణలకే కాక యావత్ భారతదేశంలో ఉన్న రజకులకు గర్వకారమన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనమందరం కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె ఆశయాలను మనమందరం కూడా కొనసాగించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మంగయ్య, లక్ష్మన్న, ఎల్ఐసి నాగరాజు, మల్లికార్జున, మల్లి, కరెంటు రవి, రాజా, రామకృష్ణ, హనుమేష్, నాగప్ప తదితరులున్నారు.

## కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**దేవనకొండ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నర్సారావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ జిల్లా సమితి పిలుపుమేరకు రైతులు, కార్యకర్తలతో ఎండిపోయిన పైరుతో ప్రదర్శనగా సిపిఐ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి రాజశేఖర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాల పూర్తిగా విఫలమయ్యాయన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటలు సాగు చేసుకున్నారని పంటలు వేసుకున్న తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోగా వేలకు వేలు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టుకోవడం జరిగిందన న్నారు. పెట్టిన పెట్టుబడులు సైతం చేతికందే పరిస్థితి కనిపించడం లేదన్నారు. కావున నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం, పాలకులు ఆదుకోవాలన్నారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కృష్ణ, మండల నాయకులు వెంకటేష్, భూపేష్, సుల్తాన్, రషీద్, రామాంజి, కోదండ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు మధు, భాస్కర్, రంగన్న, సురేంద్ర, రవి , రామాంజనేయులు, భాస్కర్, నరేష్, రంగస్వామి, పరమేష్, రహంతుల్లా, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టును నిరసిస్తు సంతకాల సేకరణ

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుదు అక్రమ అరెస్టును నిరసిస్తు తెలుగు తమ్ముళ్లు సంతాకల సేకరణ కార్యక్రమము చేపట్టారు. కోవెలకుంట్ల పట్టణంలో మంగళవారము తెలుగు తమ్ములు, గడ్డంరామకృష్ణారెడ్డి మురళీ, అమడాల మద్దిలేటి కలిసి సంతకాల సేకరణ కార్యక్రము చేపట్టారు ఈకార్యక్రమమును మంచి స్పందన లబించింది.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉత్తమ టీచర్కి ఘన సన్మానం

**గడివేముల, సెప్టెంబర్26, ప్రభాతవార్త ;** గడివేముల ఆర్యవైశ్య సోదరుడు భీమిశెట్టి మల్లికార్జున శెట్టి సౌత్ ఇండియా ఐకానిక్ బెస్ట్ టీచర్-2023 అవార్డు సాధించడంతో మంగళవారం నాడు ఆర్యవైశ్య సోదరుడు సీవీ రమణయ్య ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.రామేశ్వరరావు, గడివేముల గ్రామ ప్రధాన అర్చకులు ఆదినారాయణశర్మ, గడివేముల ఆర్యవైశ్య సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్బంగా రాజరాజేశ్వరి పాఠశాల హెచ్ఎం రామేవ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో పనిచేసే గణితం ఉపాధ్యాయుడు, తమ శిష్యుడు మల్లికార్జునశెట్టికి సౌత్ ఇండియా ఐకానిక్ ఉత్తమ ఉపాధ్యా అవార్డు రావడం చాలా గర్వంగా ఉందని, కష్టపడి పనిచేసే స్వభావం కలవాడని ఆయన సేవలను కొనియాడారు. అలాగే గ్రామ ప్రధాన పురోహితుడు ఆదినారాయణశర్మ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా మల్లికార్జునశెట్టి అవార్డు అందుకోవడం, ఆర్యవైశ్య కుటుంబానికి మన గ్రామానికి గర్వకారణమన్నారు. ఇంకా ఇలాంటి ఉత్తమ అవార్డులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మల్లికార్జునశెట్టి మాట్లాడుతూ తనకు సౌత్ ఇండియా ఐకానిక్ బెస్ట్ టీచర్ అవార్డు రావడం ఎంతో గర్వంగా ఉందని, చిన్నప్పటి నుంచి ఏదైనా సాధించాలనే ఉద్దేశ్యంతో, కష్టపడే మనస్తత్వంతో ముందుకు సాగానని, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో అహర్నిశలు కష్టపడి పనిచేశనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు సి.వి.రమణయ్య, ఈపూరి పద్మనాభయ్య, రాచమడుగు సతీష్కుమార్, గూటూరు వెంకటేశ్వర్లు, నరహరి మల్లికాఆర్జున, ఈపూరి విజయ్కృష్ణ, రమేష్, రాజేష్, రేవూరి మల్లికార్జున, ఈపూరి రాఘవేంద్ర, ఈపూరి మహేష్బాబు, షణ్ముఖసాయి, తోటి ఉపాధ్యాయులు, స్నేహితులు పాల్గొన్నారు.

## కరువు మండలంగా ప్రకటించి..పరిహారం అందించాలి..

**ఆస్పరి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ఆస్పరి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి తక్షణమే పరిహారం అందించాలని సిపిఐఎంఎల్ పార్టీ లిబిరేషన్ ఆలూరు తాలుక కార్యదర్శి మునిస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చిరుమాన్దొడ్డి రైతుల పంట పొలాలు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అరకొర వర్షాలకు వేసిన విత్తనం వేస్తే వర్షాలు కురవకపోవడంతో మొలకెత్తలేదని దీంతో రైతన్నలు నానా కష్టాలు పడుతున్నారన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు విపరీతంగా ఉన్నాయని బిందె నిండాలంటే బోరు దగ్గర బండ కట్టాల్సిందేనన్నారు. రైతులు అప్పులు తెచ్చి పంటను వేస్తే వర్షం లేకపోవడంతో వేసిన పంటను పీకేస్తున్నారన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో రైతులు వేసిన పంటలు పత్తి, వేరుశనగ, మిర్చి, మొక్కజొన్న, ఆముదం, కంది వంటి పంటలు సకాలంలో వర్షాలు లేక పంటలు దెబ్బతిని ఎండిపోయాయన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబిరేషన్ పార్టీ మండల నాయకులు సోమన్న, రంగనాథ్, లక్ష్మన్న, రాజు, చంద్ర, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి బహుమతులు గెలుచుకోండి

**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 26, ప్రభాతవార్తః** నంద్యాల డిపో నుండి నంద్యాల-రుద్రవరం రూట్లో తిరిగే బస్సుల్లో గిఫ్ట్స్కీమ్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈరూట్ బస్సుల్లో ప్రయాణం చేసే వారు ప్రయాణం చేసిన తరువాత తమ టిక్కెట్ వెనకాల తమ యొక్కపేరు, అడ్రస్ మరియు సెల్నంబరు రాసి బస్సులో ఉన్న గిఫ్ట్స్కీమ్ బాక్స్లో వేయాలి. ప్రతి 15 రోజుల కోకసారి బస్సులలో వున్న టిక్కెట్లను బయటకు తీసి లక్కిడిప్ ద్వారా గెలుపొందిన ముగ్గరికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈగిఫ్ట్స్కీమ్ 27-09-2023 నుండి అమలు చేయడం జరుగుతుందని ప్రయాణికులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి బహుమతులు గెలుచుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

## నేడు బనగానపల్లెలో జగనన్నకు చెబుదాం...

### - స్పందన కార్యక్రమం - జిల్లా కలెక్టరు



నంద్యాల, సెప్టెంబరు 26, ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అదే శాల మేరకు వారంలో ప్రతి బుధ వారం, శుక్రవారం మండలస్థాయి లో జగనన్నకు చెబుదాం స ్పందన కార్యక్రమం నిర్వహించాలని ఇచ్చిన అదేశాల మేరకు ఈనెల 27వ తేదిన బనగానపల్లెలో మండలస్థాయిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. బనగానపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తారు. స్పందన కార్య క్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. మండలస్థాయిలో ఉన్న ప్రజలు సమస్యలు వున్న వారు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## టిడిపి క్లస్టర్ ఇంచార్జీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూమా



నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: నంద్యాల మండలం 37వ వార్డు మాజీ కౌని ్సలర్ మామిడి ఉషారాణి భర్త మామిడి నాగరాజు అనారోగ్యరీత్యా ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటిని చేరుకున్న విషయం తెలుసుకొని నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్ ్జ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ ్మనందరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్యాన్ని కాపాడుకొని త్వరగా కోలుకోని పార్టీలో క్రియాశీలకంగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే కోరారు. ఈయన వెంట 34వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ మాబువలి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్న మున్సిపల్ కమిషనరు



కర్నూలు మున్సిపల్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: నగరంలో జరుగుతున్న వినాయక నిమజ్జన మహోత ్సవంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ శాఖ అధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన గణనాథుని వద్ద మున్సిపల్ కమిషనరు తేజ డ్యాన్సులు వేసి అందరిని ఉత్సాహపరిచారు. కమిష నరుతో పాటు మున్సిపల్‌శాఖ అధికారులు యువత కలిసి డ్యాన్సులు వేసి అందరిని అకట్టుకున్నారు. గణేష్ మహారా జ్‌కి జై అంటే కమిషనర్ అందర్నీ ఉత్సాహపరిచారు.

## వాల్మీకి బసవరాజు



## మృతి పార్టీకి తీరనిలోటు

ఆదోని రూరల్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త : టిడిపి సీనియర్ నాయకుడు వాల్మీకి బసవరాజు మృతి పార్టీకి తీరని లోటు అని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. మదిరె గ్రామానికి చెందిన వాల్మీకి బసవరాజు అనే టిడిపి సీనియర్ నాయకులు కర్నూలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మంగళవారం మరణించిన బసవరాజు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. మీ కుటుంబానికి తెదేపా ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ,సాదిక్‌వలి, భరత్,స్థానిక నాయకులు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## భూసర్వే హద్దురాళ్ల ఏర్పాటును



## వేగవంతం చేయండి

చాగలమర్రి,సెప్టెంబర్26,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తొలి విడతగా భూములను రీసర్వేచేసిన భూముల్లో హద్దురాళ్లను ఏర్పాటును వేగవంతం చేయాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి కోరారు.మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో రీసర్వే జరిగిన భూముల్లో ఏర్పాటుచేస్తున్న హద్దురాళ్లను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోవర్ సహాయంతో హద్దులకు ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.చాగలమర్రి మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద మల్లెవేముల,చాగలమ ర్రి గ్రామాల్లో రీసర్వే చేయించి హద్దురాళ్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .రెండవ దశలో ముత్యాలపాడు,పెద్దవంగలి,చిన్నవంగలి డీవనిపెంట గ్రామాల్లో ఉన్న 18వేల ఎకరాలకు పైగా భూమిని రీసర్వే చేయించడం జరిగిందని వాటికి కూడా హద్దు రాళ్లను ప్రభుత్వం నాటించడం జరుగుతందన్నారు.భూరీసర్వే డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి హద్దు రాళ్ల ఏర్పాటు పై సమాచారం అడిగి తెలుసుకున్నారు.మండలంలో ఇప్పటి వరకు ఆరు గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని రైతులకు భూసర్వే జరిగిన భూములను త్వరితగతిన హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.ఆయన వెంట

# నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

నంద్యాల క్రైం, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: బీట్‌లు బాగ పెంచి రెగ్యులర్‌గా జరిగే నేరాలపై దృష్టిసారించాలని, పూర్తిస్థాయిలో నియంత్రణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. మంగళవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు. ముందుగా పోలీస్‌స్టేషన్‌లో విధినిర్వహణ, సిబ్బంది పనితీరు ముఖ్యమైన కేసులపై దరా ్యప్తు స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, డ్యూటీ రోస్టర్ వివిధ క్రైం రికార్డులు పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను, సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ సవరణలు ఉండేలా చుసుకోవాలని అదేశించారు. రౌడీషిటర్లు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రతే ్యక నిఘా ఉంచాలన్నారు. ముఖ్యమైన కేసులకు సంబంధించి ట్రైల్‌మానిటరింగ్ సిస్టం ద్వారా కేసులు పురోగతిని పరిశీలించి నిందితులకు సాక్షధారాలతో శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహారిస్తు వారికి సేవలు అందించాలని తెలిపారు. విజుబుల్ పోలిసింగ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, మోటర్ వెహికల్ చట్టాలన్ని గట్టిగా అమలు చేయాలని అదేశించారు. సంఘవిద్రోహ శక్తుల అటకట్టించేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని అదేశించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సామాన్యుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతగా కృషిచేయాలని తెలిపారు. స్టేషన్‌కు వచ్చే పిటిషన్లను ఎప్పటికప్పుడు పరిస్కరించేదిశగా పోలీసులు వ్యవహారించాలని సూచించారు. పోలీస్ వ్యవస్థ పట్ల మంచిగా పనిచేసి



ప్రజల్లో మంచి నమ్మకం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో టూటౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి, జయరాముడు, అర్బన్ పిఎస్ సిఐ దస్తగిరిబాబు, సిసి నాగరాజులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుతో వైసీపీ పతనం ప్రారంభం అయింది

### -బెదిరింపులకు, అరెస్టులకు భయపడే ప్రసక్తిలేదు -14వ రోజు రిలేనిరాహారదీక్ష



నంద్యాల విద్య, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డును అ క్రమంగా ఎలాంటి అధారాలు లేకుండా అరెస్టు చేసి పైశాచికానందం పొందుతున్న వైసీపీ నాయకులకు రాబోయే ఎన్నికలు వారికి చివరి ఎన్నికలు అవుతాయని బెదిరింపులకు, అదిరింపులకు భయపడే ప్రసక్తిలేదని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఫరూక్‌లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా 14వ రోజు రిలేనిరాహారదీక్షల్లో ఉప్పరి సంఘం నాయకులు, కార్యర్తలు దీక్షలో పాల్గ ొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఇంటింటికి ఒక కార్యకర్త తయారయ్యారని మహిళలు కూడ మేంసైతం అంటూ ముందుకు వచ్చి దీక్షలో కూర్చోవడం విశేషం. ఈరోజు మన రాష్ట్రం బాగుపడిందంటే అందుకు చంద్రబాబునాయుడు కారణమని ఐటి కంపెనీలు, యువత ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. గత నాలుగు సంవత ్సరాలుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అవినీతికి మారుపేరుగా వైసీపీ నిలిచిందన్నారు. జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటు ఎంపి నియోజకవర్గం టిడిపి కైవసం చేసుకునేందుకు ప్రతికార్యకర్త సైనికుడిలా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పరి సురేష్‌తో పాటుఉప్పరి సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు భూమా బ్రహ్మానందరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.

## వార్తా ప్రభావం స్పందించిన అధికారులు..

### - ఎట్టకేలకు పారిశుధ్య పనులు చేయించిన అధికారులు



గడివేముల, సెప్టెంబర్26, ప్రభాతవార్త ; వార్తా దినపత్రికలో మంగళవారం పడకేసిన పారిశుద్ధ్యం.... అనే కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన పంచాయతీ అధికారులు ఎట్టకేలకు మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పేరుకుపోయిన మురుగును తొలగించారు. బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే తమదృష్టికి తీసుకురావాలని పంచాయతీ అధికారులు తెలిపారు. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపడతామని చెప్పారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## శ్రీసబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం



శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్ 26,ప్రభా త వార్త : శ్రీగిరిక్షేతంలో లోక కల్యాణం కొసం దేవస్థానం ఉదయం ఆలయప్రాంగ ణం లోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి (కుమా రస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా(నర్కారిసేవగా)నిర్వహించ బడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించండి

### - ఈనెల 30 నుండి గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించాలి -జిల్లా కలెక్టరు



నంద్యాల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తేది నుంచి 30 రోజుల పాటు గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించాలని అందుకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరు నంద్యాల మండలం చాబోలు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్యసురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈనెల 30 నుంచి నెలరోజుల పాటు ప్రతిగ్రామంలోను వైయస్ఆర్ విలేజ్ క్లినిక్‌లతో పాటు పట్టణంలోని పట్టణ ఆరోగ్యకేంద్ర పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యశిబిరాల్లో ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లతో పాటు 162 రకాల మందులు 18 రకాల శస్త్రచికిత్సల కిట్లు, 18 రకాల ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈనెల 15 నుంచి వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సమస్యలున్నవారిని గుర్తించి వారి వివరాలను వైద్యసిబ్బందికి అందజేశారన్నారు. ఆరోగ్యసమస్యలున్న వారు వైద్యశిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఎఎన్ఎంలు, కమ్యూనిటి హెల్త్‌అఫీసర్లు, టోకెన్ నంబర్లు ఇస్తారన్నారు. రోగులకు ఏవరికైనా పెద్ద చికిత్సలు అవసరమయితే ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెట్‌వర్కు ఏరియా అసుపత్రులకు రెఫర్ చేయాలని సూచించారు. సంబంధిత వైద్యపరీక్షలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెస్తే డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రెఫర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి రామనాథం, డిఎం అండ్‌హెచ్ఓ డా.రాగిరి వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా.జఫ్రుల్లా, ఎంపిడిఓ సుగుణశ్రీ, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, స్త్రీ శిశుసంక్షేమశాఖ పిడి నిర్మల, సిడిపిఓ చంద్రకళ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# విద్యార్థులను బూటుకాలుతో కొట్టిన ఖాకీ



నంద్యాల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: విద్యార్థులను, విద్యార్థి సంఘ నాయకులను ఒక పోలీస్ మంగళవారం కలెక్టరు కార్యాలయం వద్ద బూటు కాలితో కొట్టడంతో ఉద్రిక్త పరిస్ ్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు పోలీస్ అంక్షలను లెక్కచేయకుండా కలెక్టరు కార్యాలయంలోకి వెళ్లి అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం విద్యార్థులు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో కలెక్టరు కార్యాలయం వద్ద విద్యార్థి సంఘం నాయకులను, విద్యార్థులను లోపలికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు నిరంజన్‌కుమార్ తాము లోపలికి వెళ్లి కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చి వస్తామని పోలీసులతో పేర్కొన్నారు. దీంతో పోలీసులు విద్యార్థులను, విద్యార్థి సంఘ నాయకులను లోపలికి వెళ్లకుండా ప్రధాన ద్వారం మూసి అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు తోపులాట జరిగింది. దీంతో అక్కడున్న ఓ పోలీస్ కలెక్టరు కార్యాలయంలోనికి వెళ్లడానికి ప్రయత్నించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కుమార్‌ను బూటుకాలుతో తన్నడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతంగా మారింది. దీంతో విద్యార్థులు మూకుమ్మడిగా లోపలికి వచ్చి డిఆర్వో పుల్లయ్యకు వినపత్రం ఇచ్చారు. విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర ్సటిని ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి ఒక మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలన్నారు. సంక్షేమ హాస్టళ్లల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు.

## జగన్‌కు ఓటమి భయంతోనే చంద్రబాబును అక్రమ అరెస్టులు

### మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి




ఆత్మకూరు సెప్టెంబర్26,ప్రభాతవార్త: రాబోయో ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన ్‌రెడ్డికి ఓటమి భయంతోనే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టులు చేశారని తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులకు నిరసనగా 14వ రోజు రిలేనిరహారదీక్షలను సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ అవినీతికేసులో జగన్‌ను అరెస్టు చేస్తే అధికారులు సైతం జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలో వైసిపికి ప్రజలు గట్టిగా బుద్దిచెబుతారని అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంమే కాక ప్రపంచదేశాలు ఉలికి పడ్డాయని తెలిపారు. ప్రపంచం అంతట చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ధర్నాలు చేస్తున్నారన్నారు. ప్రజల్లో మార్పు ఒకసారి మొదలైదంటే వైసిపి పార్టీకి గద్దుకాలం మొదలైన్నట్లే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల సత్యనారాయణచౌదరి, శిశంకర్‌శర్మ, షాబుద్దిన్, ఖాజా, రమణ, నాగరాజు, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, నాగూర్‌ఖాన్, రాంమూర్తి, రమేష్‌గౌడ్, సతీష్, పస్పిల్ మున్నా, తదితరులు పాల్గోన్నారు.

## పెళ్లి ఇష్టం లేక.. యువకుడు ఆత్మహత్య



ఎమ్మిగనూరు క్రైం, సెప్టెబంర్ 26 ప్రభాతవార్త: పెళ్లి ఇష్టం లేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఎమ్మిగనూరులో చోటు చేసుకుంది. ఎమ్మిగనూరు మండల పరిధిలోని గుడికల్ గ్రామ సమీపంలో చెరువులో మంగళవారం ఉదయం సురేష్(25) మృతదేహం లభ్యం అయింది. ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గొల్ల సురేష్ మృతదేహన్ని పరిశిలించారు. వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మిగనూరు జీఆర్పీలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. కర్నూలు జిల్లా సి.బెళగల్ మండల కేంద్రానికి చెందిన గొల్ల చిన్న హనుమతు, భాగ్యమ్మ దంపతుల పెద్ద కుమారుడు గొల్ల సురేష్‌కు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు. కుటుంబ సభ్యుల మధ్య మనస్పార్థలతో ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. సురేష్ తండ్రి గొల్ల చిన్న హనుమంతు గురురాఘవేంద్ర ప్రాజెక్టులో ఉద్యోగం చేస్తూ మరణించాడు. తండ్రి ఉద్యోగం సురేష్‌కు వచ్చింది. అయితే గొల్ల సురేష్ అమ్మా నన్ను క్షమించు నీకు తమ్ముడు మను తోడుగా ఉన్నాడు. తమ్ముడును జాగ్రత్తగా చూసుకోండి అమ్మా అంటూ సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్సార్బీసీ కాలువలో పడి యువకుడు మృతి

బనగానపల్లె,సెప్టెంబర్26,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ శివార్లలోని ఎస్సార్బీసీ కాలువలో పడి పట్టణంలోని ఎస్టీ అర్బన్ కాలనీకి చెందిన యువకుడు మధుశేఖర్(24) మృతి సంఘటన చోటు చేసుకుంది.మృతుడి తండ్రి బోయ గట్టు మద్దిలేటి తెలిపిన వివరాల మేరకు మధుశేఖర్ పట్టణంలోని కొండపేట ఏరియాలో వలంటీర్‌గా పనిచేస్తున్నాడన్నారు.ఈనెల 24వ తేదిన పట్టణ శివార్లలోని మౌలాలి స్వామి దర్గా వెనుక వైపు ఉన్న ఎస్సార్బీసీ కాలువలో మధుశేఖర్ కాళ్లు కడుక్కునేందుకు దిగాడని ప్రమాదవశాత్తూ కాలుజారి ఎస్సార్బీసీ కాలువలో పడ్డాడన్నారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఎస్సార్బీసీ కాలువ వెంట గాలించగా ఆచూకీ లభ్యంకాలేదన్నారు.మంగళవారం ఉదయం అవుకు మండలంలోని గద్దమేకలపల్లె గ్రామం వెలుపల ఉన్న ఎస్సార్బీసీ కాలువలో మధు శేఖర్ మృతదేహం నీటి పై తేలుతూ ఉండడంతో గమనించిన తండ్రి మద్దిలేటి,కుటుంబ సభ్యులు గమనించి మధుశేఖర్ మృతదేహన్ని బయటకుతీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అవుకు ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం ఘటన స్థలానికి చేరుకుని మధుశేఖర్ మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ మేరకు మృతుడు తండ్రి మద్దిలేటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## బాబును విడుదల చేసేవరకు పోరాటాలు ఆగవు



ఆదోని,సెప్టెంబరు 26, ప్రభాతవార్త : చంద్రబాబునాయుడును విడుదల చేసేవరకు పోరాటాలు ఆగవని తెదేపా సీనియర్ నాయ కులు ఉమావతినాయుడు అన్నా రు. మంగళ వారం పట్టణంలో తెదేపా అధినేత చంద్రబాబునా యుడు అక్రమ అరెస్టుకు నిరసన గా తెదేపా ఇంచార్ ్జ,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద 14వ రోజు రిలేని రాహార దీక్షలు కొనసాగాయి. చంద్రబాబు అక్రమ అరెస్టుకు సంఘీబావంగా ఎస్‌సి(మా దిగ) సోదరులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఉమాపతినాయుడు మాట్లాడు తూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లిన వ్యక్తి నేడు అవినీతిపై నీతులు చెబుతున్నారన్నారు. గత నాలుగేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి చేయని స్కాం లేదన్నారు. రాజకీయ కక్ష్యతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించి తెదేపా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించిన పాఠశాల



నంద్యాల విద్య, సెప్టెంబరు 26, ప్రభాతవార్త: గత ఏడాది పదవ తరగతి పరీక్షలు రాష్ ్ట్రస్థాయిలో అత్యంత పకడ్బందిగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా దిగ్విజయంగా నిర్వహించారు. పరీక్షలు ప్రణాళికబద్ధంగా నిర్వహించి రాష్ట్రస్థాయి మంచి ఫలితాలు సాధించిన వారికి విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ బహుమతులను షిల్డ్‌లను అందజేశారు. రాష్ట్రస్థాయిలో పదవతరగతి పరీక్షలు 2022-23 సంవత ్సరాల్లో 3వ ర్యాంకు సాధించిన నంద్యాల జిల్లాలోని గుడ్‌షప్పర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ జేస్సిపాల్‌కు, విద్యార్థినికి ప్రశంస పత్రాన్ని, సీల్డ్‌ను అందజేశారు. కార్యక్రమంలో కడప, కర్నూలు, అనంతపురం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కల్పలతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్భయంగా క్రమశిక్షణతో ఇష్టంతో కూడిన చదువు చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ప్రిన్సిపాల్ జేస్సిపాల్ మాట్లాడుతూ గత 30సంవత ్సరాల్లో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఐఏఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్, వైద్య, నావి వంటి పదవులతో పాటు విదేశాలకు సైతం వెళ్లిన వారు ఈ పాఠశాలలో చదివిన వారు ఉన్నారన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఈ పాఠశాల నిలిచిందన్నారు. పాఠశాలను గత కొన్ని సంవత ్సరాలుగా ఎంతో కష్టపడి అందరి సహకారంతో అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలతో పాటు ఇంగ్లీషుమీడియం బోధనతో విద్యాబ్యాసన కొనసాగుతుందన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు దేవుని ఆశీస్సులతో ఈ పాఠశాల దిగ్విజయంగా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సామేలుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు : డిఇఓ వి.రంగారెడ్డి



వెల్దుర్తి,సెప్టెంబర్26,ప్రభాతవార్త : మధ్యాహ్న భోజనంలో వంట ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యత పాటించాలని లేనిపక్షంలో ఏజెన్సీ రద్దు చేస్తామని కర్నూలు జిల్లా డిఇఓ వి.రంగారెడ్డి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ఆయన మాట్లాడారు.పదోతరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎం, ఉపాధ్యాయులకు సూచించారు.నాడు-నేడు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాల మౌలికవసతులలో ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలపాలని సూచించారు.మధ్యాహ్నభోజనంలో విద్యార్థులకు వడ్డిస్తున్న వంటకాలను డిఇఓ రుచి చూశారు.అదేవిధంగా అదే పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామనాయక్,ఉపాధ్యాయులు బ్రహ్మయ్య,ఎంపిపిఎస్ పాఠశాలల హెచ్ఎంలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

### :- ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ




ఆలూరు,సెప్టెంబరు 26,ప్రభాతవార్త : తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని ఆలూరు తెదేపా ఇంచార్ ్జ కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు కోసం మేముసైతం రెండోరోజు న్యాయవాదులు ప్రవీణ్‌కుమార్,షేక్షావలి,వాయుజోత్తమరావు, రవి,ప్రసాద్,జ్యోతి,సిద్దప్ప,రామాంజనేయులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తెదేపా ఇంచార్ ్జ సుజాతమ్మ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ నీతి నిజాయితీ గల చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా కేసులు బనాయించి ముఖ్యమంత్రి రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం నాలుగేళ్ల పరిపాలనలో జగన్‌రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సిఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి, రైతు కమిటీ తాలుక అధ్యక్షులు దేవేంద్రప్ప,మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, జిల్లా నాయకులు నరసప్ప,కిషోర్, రఘుప్రసాద్‌రెడ్డి,సర్పంచ్ ఎల్లప్ప,గూళ్యం రామాంజనేయులు,ముదు ్రంగ తదితరులున్నారు.

## అందని రేషన్ బియ్యం.. లబ్ధిదారుల ఆందోళన



కొత్తపల్లి,సెప్టెంబర్26,ప్రభాతవార్త ; మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ బియ్యం అందలేదని కొంతమంది లబ్ధిదారులు మంగళవారం బియ్యంకార్డులు చూపుతూ ఆందోళన వ్యక్తంచేశారు. కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగించేవాళ్లమని బియ్యం అందకుంటే ఎలా జీవనం కొనసాగించాలని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తంచేశారు. సుమారు 50మంది లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందలేదని స్థానికులు తెలిపారు.ఈ విషయం పై గ్రామ వీఆర్వో నరసింహా ను వివరణ కొరగా ఈ సమస్య మా దృష్టికి వచ్చిందని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.ప్రస్తుతం లాగిన్ క్లోజ్ అవ్వడంతో ఈ నెల బియ్యం పంపిణీ చెయ్యలేమన్నారు.వచ్చేనెలలో ముందుగానే వారికి బియ్యం అందేలా చూస్తామన్నారు.